www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

బుధవారం
18-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 87

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 11

# సిరి కథనానికి స్పందన

## వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానన్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

వెల్దుర్తి,మార్చ్ 17,(సిరి న్యూస్ ): కలెక్టర్ అమ్మ కరుణించు అనే కథనానికి స్పందించిన నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి చరవాణిలో మాట్లాడుతూ వాళ్లకు తొందర్లోనే ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించి వెల్దుర్తి గ్రామంలో ఖాళీ గా ఉన్న ప్రభుత్వ భూమిలో 100 గజాల ఖాళీ జాగలో ఇంటి నిర్మాణం జరిగేటట్టుగా చూస్తానని మాట ఇచ్చారు. అని పిట్టల బూదేమ్మ తెలిపారు.







# జనగణన

- జిల్లాలో సమగ్ర జనాభా లెక్కల సేకరణ
- రెండు విడతల్లో వివరాల సేకరణ
- వచ్చే మేలో ఇంటింటికీ ఎన్యూమరేటర్లు
- మే 11 నుంచి జూన్ 9 వరకు వివరాలు సేకరణ
- అంతా డిజిటలైజేషన్ పద్ధతిలో మొబైల్ యాప్ ద్వారా నమోదు
- మొదలైన జిల్లా, డివిజన్ ఆఫీసర్లు కమిషనర్లు, తహసీల్దార్లు, డిటిలకు శిక్షణా తరగతులు
- 2026 వరకు భారీగా జనాభా పెరిగే అవ కాశం
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటిసారి వివరాల సేకరణ

6




జనగణనకు అంతా సిద్ధమవుతోంది. గత కొన్నేళ్లుగా వాయిదా పడుతున్న జనాభా లెక్కల సేకరణ వచ్చే మేలో మొదలుకానుంది. ఉమ్మడి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం 2011లో చేపట్టిన జనాభా లెక్కలే ఇప్పటికీ జిల్లా జనాభాకు ప్రామాణికంగా ఉన్నాయి. తెలంగాణ ఏర్పాటు తర్వాత సమగ్ర కుటుంబ సర్వే చేపట్టారు. తర్వా త కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజాపాలన పేరుతో సామాజిక, ఆర్థిక కుల, గణన చేపట్టింది. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలు, దేశ అభివృద్ధి, లోటుపాట్లపై ప్రణాళికలు రూపొందిం చాలంటే జనాభాపై స్పష్టత ఉండాలి. అలాగే ఆయా వర్గాల్లో అర్హులకు ప్రయోజనాలు దక్కా లన్నా ఈ జనాభా వివరాలు కీలకం దీంతో జన గణనకు కేంద్ర హోంశాఖ ఇప్పటికే అంతా సిద్ధం చేసింది. జిల్లాలోనూ ఈ మేరకు మూడు రోజులపాటు శిక్షణ తరగతులను నిర్వ హించనున్నారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో శిక్షణ తరగతులు మొద లయ్యాయి. మండల పరిధిలో తహసీ ల్దార్లు, మునిసిపాలిటీ కమిషనర్లకు శిక్షణ ఇస్తున్నారు.


-మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

# నిర్మాణంలో జాప్యం విద్యార్థులకు శాపం

## దౌల్తాబాద్ హైస్కూల్‌కు గ్రహణం

- కొత్త భవనానినికి స్వచ్ఛంద సంస్థ నిధులు
- అధికారిక అనుమతులు ఉన్నా నిర్మాణంలో జాప్యం
- పాత భవనం కూల్చరు.. కొత్తది కట్టరు
- గ్రామ పంచాయతీ నిర్లక్ష్యానికి నిదర్శనం
- జిల్లా కలెక్టర్ పట్టించుకోవాలి

3


GOVERNMENT OF TELANGANA
SCHOOL EDUCATION DEPARTMENT

From
S.Venkateshwarlu
The DEO & E.O., DPO,
T.SamagraShiksha, Sangareddy

To
Executive Engineer
TGEWIDC
Sangareddy

Lr.No.1219/Plg/TSS/2025-26, Dt.09.09.2025

Sir,

Sub:- TSS Sangareddy – Representation of GHM, ZPHS Doulthabad, Hathnoora(M) – Dismantle collapsed school building – Request – Regarding.

Ref:- Lr.No.31/ZPHS/DBD/2025,Dt.28.08.2025 from the GHM, ZPHS Doulthabad, Hathnoora(M).

+ + +

With reference to the subject cited, the GHM, ZPHS Doulthabad, Hathnoora(M) has represented vide reference cited, due to continuous rain fall a portion of the school building ZPHS Doulthabad, Hathnoora(M) has collapsed on 27.08.2025 evening hours. The remaining building structure has become unsafe and poses a serious risk to the safety of the students and staff.

Further, the GHM, ZPHS Doulthabad, Hathnoora(M) has requested to dismantle the collapsed and unsafe portions of the building immediately to avoid any further accidents.

In this regard, It is requested to the Executive Engineer, TGEWIDC, Sangareddy to enquire and submit a Structural Soundness Certificate.

Yours faithfully

DEO & E.O., DPO
TSS, Sangareddy

To
The GHM, ZPHS Doulthabad, Hathnoora(M)
The Mandal Educational Officer Hathnoora




- నిరుపయోగంగా తూప్రాన్ సమీకృత మార్కెట్ భవనం
- ప్రధాన రోడ్డుపైనే మార్కెట్
- నరకం చూస్తున్న వాహనదారులు

4

# రూ.కోట్లు వెచ్చించారు.. వినియోగం మరిచారు !

## స్వార్థ రాజకీయాలతో ప్రజలకు ఇబ్బందులు

తూప్రాన్ మార్చ్ 17 సిరి న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్ రోడ్డులో నిర్మించిన ఇంటర్ గ్రేటెడ్ మార్కెట్ ను సుమారు 11 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మంత్రి హరీష్ రావు అన్ని వసతులతో సౌకర్యంగా రాబోయే తరాలకు ఉండాలని ముందుచూపుతో సెప్టెంబర్ 2, 2022లో ప్రారంభించారు. తూప్రాన్ పట్టణంలో నిర్వహిస్తున్న పాత మార్కెట్ను కొద్దిపాటి ఇబ్బందులతో కొత్త మార్కెట్ లోకి తరలించడం జరిగింది. డ్రా పద్ధతిలో నెంబర్ ప్రకారం షాపులను కేటాయించడం ద్వారా మార్కెట్ నిర్వాహకులు కూరగాయలు, మాసం, చేపలు ఒకేచోట దొరికేలా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనంలో ఏర్పాట్లు చేసుకున్నారు.

# రామాయంపేట పట్టణ అభివృద్ధి ఇంకెన్నాళ్లకు?

- గాంధీ రోడ్డు, పాత హైవే రోడ్డు వెడల్పు పనుల్లో రాజకీయ జోక్యం
- పదేళ్ల టిఆర్ఎస్ పాలన
- ప్రస్తుత కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కూడా వెనకంజే
- ఎమ్మెల్యే స్పందించాలని రామాయంపేట జనం డిమాండ్

5



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- **వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్**

**పాపన్నపేట్ మార్చ్ 17 (సిరి న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాపన్నపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వైద్య స్క్రీనింగ్ శిబిరం సమగ్ర నివేదిక గురించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైద్య స్క్రీనింగ్ జిల్లాలోని అన్ని PHCలు మరియు సబ్ సెంటర్లలో ఈ శిబిరాలు నిర్వహించబడినవని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని 157 సబ్ సెంటర్లు మరియు 19 PHCలలో స్క్రీనింగ్ కార్యక్రమం జరగగా ఈ శిబిరాలలో మొత్తం 1307 మంది హైపర్‌టెన్షన్ (బీపీ పరీక్ష), డయాబెటిస్ (రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్ష) క్యాన్సర్ స్క్రీనింగ్ (మౌఖిక మరియు స్తన క్యాన్సర్) హీమోగ్లోబిన్ పరీక్ష తదుపరి పరీక్షల కోసం 313 రక్త నమూనాలు సేకరించబడిందన్నారు. ఈ రక్త నమూనాలను టిహబ్ నమూనా రవాణా వ్యవస్థ ద్వారా టిడయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు పంపబడినవని వివరించారు. అక్కడ నిర్వహించే పరీక్షల CBP (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) HbA1C(లిపిడ్ ప్రొఫైల్)LFT (లివర్ ఫంక్షన్ టెస్టులు) RFT (రెనల్ ఫంక్షన్ టెస్టులు) అవసరమైన ఇతర ప్రయోగశాల పరీక్షలుస్క్రీనింగ్ సమయంలో గుర్తించిన అనుమానాస్పద కేసులను తదుపరి పరీక్షలు మరియు చికిత్స కోసం తగిన ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేయడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన సమర్ధవంతమైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. వైద్య స్క్రీనింగ్ శిబిరం ద్వారా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో హరిప్రసాద్,, మెడికల్ ఆఫీసర్ అన్వర్, సిహెచ్ఓ చందర్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# 14 ఏళ్ల పిల్లలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్

## ఆరోగ్య రక్షణకు సర్కార్ ముందడుగు

## రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా

**రామాయంపేట, మార్చి 17 (సిరి న్యూస్)** పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం 14 సంవత్సరాల పిల్లలకు HPV Vaccine (హెచ్‌పీవీ వ్యాక్సిన్) అందించారు. ఈ టీకా కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ లింబాద్రి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, Human papillomavirus వైరస్ వల్ల భవిష్యత్తులో వచ్చే ప్రమాదకరమైన వ్యాధులను, ముఖ్యంగా గర్భాశయ కంఠ క్యాన్సర్ వంటి సమస్యలను నివారించేందుకు ఈ టీకా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్న వయస్సులోనే టీకా వేయడం ద్వారా పిల్లలకు దీర్ఘకాలిక రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజ్ హాజరై పిల్లలతో, తల్లిదండ్రులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి తగిన విధంగా ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అందరూ బాగుండాలి ఈ టీకాలు అన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు ఆసుపత్రిల కంటే ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని,వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ఇలాంటి టీకా కార్యక్రమాలు మరింత విస్తరించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరం స్వప్న , పుట్టి సందీప్ దేవుని రంజిత్, శంకర్ గౌడ్, రవి నాయక్, మద్దెల మాధవి, చౌదరి చరిత తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనిశెట్టి అశోక్ గుప్తా, చింతల స్వామి, కంభంపాటి విప్లవ కుమార్, రమేష్ రెడ్డి, సుంకుజు దామోదర్ రావు, చింతల యాదగిరితో పాటు ఆసుపత్రి సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.











# సామర్థ్యాల వారీగా బోధించాలి

**పటాన్ చెరు, మార్చి 17, (సిరి న్యూస్):** ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు రోజు వారీగా సామర్థ్యాల వారీగా బోధించాలని సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ నోడల్ టీం అధికారి రామ కృష్ణా రెడ్డి అన్నారు. మంగళ వారం నాడు ఆయన ఆధ్వర్యంలోని తనిఖీ బృందం సభ్యులు మండల పరిధి లోని రామేశ్వరం బండ వర్కర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో తనిఖీ లు చేపట్టారు. స్కూల్ హెడ్ మాస్టర్ మహారెడ్డి విఠల్ రెడ్డి, అసిస్టెంట్ టీచర్లు మంజుల, సంధ్యల నుండి స్కూల్ కి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్లో రికార్డుల రిజిస్టర్ల నిర్వహణ పట్ల వారు తమ సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బృందంలో సభ్యులు దండు జ్యోతి, వెంకట్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సహకరించిన అందరికి ధన్య వాదాలు

కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం నిర్వహించిన అయిదు మండలాల్లో నిర్వహించిన తనిఖీ లకు సహకరించిన అందరికి డిస్ట్రిక్ట్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీమ్ ధన్య వాదాలు తెలిపింది. డిసెంబర్ 1 నుండి అమీన్ పూర్, పటాన్ చెరు, గుమ్మడిదల, రామ చంద్ర పురం, జిన్నారం మండలాలలో మొత్తం 106 ప్రభుత్వ పాఠశాల లో సందర్శనకు సహకరించిన గౌరవ జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, ఏ ఎం ఓ బాలయ్య, డీ సీ బీ సెక్రటరీ లింబాజీ, ఐదు మండలాల మండల విద్యాధికారులు సుధాకర్, నాగేశ్వర్ నాయక్, శ్రీ రాములు, విజయ్ కుమార్, పాప్లీన, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరికీ టీమ్ సభ్యులైన డి.రామకృష్ణారెడ్డి, డీ. జ్యోతి , ఏ కే ఎం లక్ష్మిలు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్ కీలకం

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- జర్నలిస్టులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన
- పిఐబి అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్





**సంగారెడ్డి, మార్చి 17 (సిరిన్యూస్):** ప్రస్తుత డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. కృత్రిమ మేధస్సు ద్వారా తయారవుతున్న కంటెంట్, తప్పుదారి పట్టించే చిత్రాలు, తప్పుడు సమాచారాన్ని గుర్తించి నిజమైన వార్తలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "వార్తలాప్" పేరుతో జర్నలిస్టులకు ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగ ఆధారిత హింస, మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జర్నలిజంలో కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సుమారు 130 మంది జర్నలిస్టులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందన్నారు. చిన్న తప్పుదారి పట్టించే సమాచారం కూడా సమాజంలో భయం, ప్రజల నమ్మకంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని పేర్కొన్నారు.మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంలాంటిదని పేర్కొన్నారు.ప్రభుత్వ పాలసీలు, పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఆమె అన్నారు. జర్నలిస్టులు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన వార్తలను అందించాలని సూచించారు. ఈ తరహా వర్క్‌షాప్‌లు జర్నలిస్టులు నూతన పరిజ్ఞానాన్ని తెలుసుకుని తమ వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల అధికారిక సమాచారాన్ని ప్రజలకు ఖచ్చితంగా చేరవేయడంలో పీఐబీ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు విస్తరిస్తున్న ఈ కాలంలో తప్పుడు వార్తలను గుర్తించి ఖండించడంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ముఖ్యమైన బాధ్యత నిర్వర్తిస్తున్నదని తెలిపారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి ఆమె వివరించారు. లింగ సమానత్వం, మహిళల సంక్షేమ పథకాలపై సీనియర్ జర్నలిస్టు సజయ కాకర్ల మాట్లాడుతూ, లింగ సమానత్వం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని, పిల్లల్లో సరైన దృక్పథాన్ని తల్లిదండ్రులు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలపై అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని చెప్పారు. జర్నలిజంలో ఏ ఐ వినియోగంపై సత్యప్రియ వివరించారు. నోట్‌బుక్ కేఎల్ఎం, చాట్ జీపీటీ, గూగుల్ పిన్‌పాయింట్, ఎలెవన్ లాబ్స్, జెమినీ ఏ ఐ వంటి పలు ఏ ఐ సాధనాలను ఎలా ఉపయోగించాలో వివరించారు. అయితే ఏ ఐ వేదికలపై వ్యక్తిగత లేదా సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్క్‌షాప్ ముగింపులో జర్నలిస్టులతో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు పి ఐ బి అదనపు డైరెక్టర్ జనరల్ సమాధానాలు ఇచ్చి, వారి సూచనలు మరియు అభిప్రాయాలను సంబంధిత మంత్రిత్వ శాఖలకు చేరవేస్తామని హామీ ఇచ్చారు.




# నిర్మాణంలో జాప్యం విద్యార్థులకు శాపం

## దౌల్తాబాద్ హైస్కూల్‌కు గ్రహణం

- కొత్త భవనానినికి స్వచ్ఛంద సంస్థ నిధులు
- అధికారిక అనుమతులు ఉన్నా నిర్మాణంలో జాప్యం
- పాత భవనం కూల్చరు..కొత్తది కట్టరు
- గ్రామ పంచాయతీ నిర్లక్ష్యానికి నిదర్శనం
- జిల్లా కలెక్టర్ పట్టించుకోవాలి

**హత్నూర, మార్చి 17(సిరిన్యూస్):** అధికారుల, పాలకుల తీరు హాస్యాస్పదంగా మారుతోంది..అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థ నిధులను ఏర్పాటు చేసి అధికారిక అనుమతులు పొందినప్పటికీ కొందరు అధికారులు, పంచాయతీ పాలకవర్గాల స్వార్థం వల్ల ఆ నిధులు తరలిపోయే ప్రమాదాన్ని కల్పిస్తున్నారు. కేవలం స్వార్ధ రాజకీయాలతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఓసాట్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా సుమారు రూ.85 లక్షలకు పైగా నిధులు మంజూరయ్యాయి. పాత స్కూల్ భవనం ఇప్పటికే పూర్తిగా కూలిపోయిన నేపథ్యంలో కొత్త భవనం నిర్మించేందుకు ఓసాట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ నిర్మాణానికి సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కూడా అనుమతులు, ఉత్తర్వులు జారీ అయినప్పటికీ గ్రామపంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్య ధోరణి కారణంగా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. పాత భవనం కూలిపోవడంతో ప్రస్తుతం విద్యార్థులకు సరైన తరగతి గదులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఓసాట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా నిధులు మంజూరై అధికారిక అనుమతులు ఉన్నప్పటికీ పనులు ప్రారంభించడం లేదు. పాత భవనాన్ని ఎందుకు తొలగించడం లేదో.. జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ పట్ల నిర్లక్ష్య ధోరణి ఎందుకు అవలంబిస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులే స్కూల్ భవన నిర్మాణానికి కావలసిన ఏర్పాట్లు అన్నింటిని పూర్తి చేసిన తర్వాత కూడా పంచాయతీ తరపున పాత భవనాన్ని తొలగించకపోవడం విడ్డూరం. సంబంధిత అధికారులు, పాలకవర్గం వెంటనే స్పందించి శిథిలమైన ప్రభుత్వ హైస్కూల్ పాత భవనాన్ని తొలగించి కొత్త భవనం నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు బిట్ల మహేష్, రెండవ వార్డ్ మెంబర్ హసాజి శ్రవణ్, కుమ్మరి హనుమంతు, బీజేవైఎం నాయకులు రాజేష్, వంశీ తదితరులు డిమాండ్ చేస్తున్నారు.



Government of Telangana
Proceedings of the District Collector and Chairman, C.S.R Committee
Sangareddy District
Present: P.Pravinya., I.A.S.
District Collector and Chairman C.S.R, Sangareddy District.

Proc. RC.No.188/CSR/2025(27), Dt:21.02.2026.

Sub: - Corporate Social Responsibility, Sangareddy District, 2025-26 – Certain Proposals received for sanction of funds to take up the Developmental Works - orders issued – Reg.

Ref: -1). Proposals received from the District Educational Officer & E.O DPO, Sangareddy, Lr.No.1151/CSR Comm/Plg/SS/2025, Dated:09.02.2026.
2).Willingness given by the OSAAT Educational Charitable Trust Dated:30.01.2026.
3). C.S. R Committee meeting held on Dt:31.12.2025.


***

ORDER:-
Through the reference cited, certain proposal has been received from The The District Educational Officer & EO DPO Sangareddy to sanction the following works under Corporate Social Responsibility since they have not received the budget from their departments.

(2) The proposals submitted by The District Educational Officer & EO DPO Sangareddy is examined with reference to the discussions during the review meeting held on Dt: 13.12.2025 the company noted below have agreed to execute the works under Corporate Social Responsibility (CSR) 2025-26. The details of the developmental work location of the work to be taken-up, amount allocated to the work as detailed below:-

(Rupees In Lakhs)

| Si. No. | Village/ Mandal | Name of the work | Est. Cost | Proposed by/Department Concerned | Name of the company Tied-up for Execution | Supervising Authority |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | Doulthabad/ Hathnoora | Construction of five Additional Class Rooms at ZPHS Doulthabad | 85.00000 | The District Educational Officer & EO DPO Sangareddy. | OSAAT Educational Charitable Trust. | TGEWIDC Sangareddy |
| Grand Total | | | 85.00000 | | | |



GOVERNMENT OF TELANGANA
SCHOOL EDUCATION DEPARTMENT

From
S.Venkateshwarlu
The DEO & E.O., DPO,
T.SamagraShiksha, Sangareddy

To
Executive Engineer
TGEWIDC
Sangareddy

Lr.No.1219/Plg/TSS/2025-26, Dt.09.09.2025

Sir,

Sub:- TSS Sangareddy – Representation of GHM, ZPHS Doulthabad, Hathnoora(M) – Dismantle collapsed school building – Request – Regarding.

Ref:- Lr.No.31/ZPHS/DBD/2025,Dt.28.08.2025 from the GHM, ZPHS Doulthabad, Hathnoora(M).

+++

With reference to the subject cited, the GHM, ZPHS Doulthabad, Hathnoora(M) has represented vide reference cited, due to continuous rain fall a portion of the school building ZPHS Doulthabad, Hathnoora(M) has collapsed on 27.08.2025 evening hours. The remaining building structure has become unsafe and poses a serious risk to the safety of the students and staff.

Further, the GHM, ZPHS Doulthabad, Hathnoora(M) has requested to dismantle the collapsed and unsafe portions of the building immediately to avoid any further accidents.

In this regard, It is requested to the Executive Engineer, TGEWIDC, Sangareddy to enquire and submit a Structural Soundness Certificate.

Yours faithfully

DEO & E.O., DPO
TSS, Sangareddy

To
The GHM, ZPHS Doulthabad, Hathnoora(M)
The Mandal Educational Officer Hathnoora






# రూ.కోట్లు వెచ్చించారు.. వినియోగం మరిచారు !



- స్వార్థ రాజకీయాలతో ప్రజలకు ఇబ్బందులు
- నిరుపయోగంగా తూప్రాన్ సమీకృత మార్కెట్ భవనం
- ప్రధాన రోడ్డుపైనే మార్కెట్
- నరకం చూస్తున్న వాహనదారులు

**తూప్రాన్ మార్చ్ 17 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్ రోడ్డులో నిర్మించిన ఇంటర్ గ్రేటెడ్ మార్కెట్ ను సుమారు 11 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మంత్రి హరీష్ రావు అన్ని వసతులతో సౌకర్యంగా రాబోయే తరాలకు ఉండాలని ముందుచూపుతో సెప్టెంబర్ 2, 2022లో ప్రారంభించారు. తూప్రాన్ పట్టణంలో నిర్వహిస్తున్న పాత మార్కెట్ను కొద్దిపాటి ఇబ్బందులతో కొత్త మార్కెట్ లోకి తరలించడం జరిగింది. డ్రా పద్ధతిలో నెంబర్ ప్రకారం షాపులను కేటాయించడం ద్వారా మార్కెట్ నిర్వాహకులు కూరగాయలు, మాసం,



చేపలు ఒకేచోట దొరికేలా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనంలో ఏర్పాట్లు చేసుకున్నారు. కాగా బాగానే నడుస్తున్న మార్కెట్ సముదాయాన్ని స్వార్థ రాజకీయాల కోసం మూయించడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపల్ అవిశ్వాసంతో పాలకవర్గం మార్పు కావడం జరిగింది. అయితే కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించిన సమీకృత మార్కెట్‌ను కేవలం దూరభారం అవుతుందని కోట్ల రూపాయలతో కట్టిన సమీకృత భవనం నుండి మార్కెట్లను ఎప్పటిలాగే పట్టణంలోని ప్రధాన రహదారిపైనే అమ్ముకోవాలని తరలించారు. దీంతో మళ్ళీ కథ మొదటికొచ్చింది.

## సంతరోజు నరకమే...

ప్రతీ మంగళవారం నాడు తూప్రాన్‌లో మార్కట్ జరుగుతుంది. ప్రధాన రోడ్డుకు అనుకొని దుకాణాలను, కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ దారిగుండా వాహనాలు వెళ్ళాలంటే నరకం చూడాల్సి వస్తోందని పలువురు విమర్శిస్తున్నారు. కోట్ల రూపాయలతో మార్కెట్ సముదాయాన్ని నిర్మిస్తే కొందరు స్వార్థం వల్ల తిరిగి ఇక్కట్ల పాలు చేశారని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం సమీకృత భవనం ధుమ్మూ ధూళితో కొట్టుమిట్టాడుతూ అలంకార ప్రాయంగా మారింది. కనీసం ఆ భవనాన్ని ఇతర ప్రభుత్వ కార్యాలయంగానైనా మార్చితే సద్వినియోగం అయ్యేది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి సమీకృత భవనంలోకి మార్కెట్‌ను తరలించి పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.









# రామాయంపేట పట్టణ అభివృద్ధి ఇంకెన్నాళ్లకు?

- గాంధీ రోడ్డు, పాత హైవే రోడ్డు వెడల్పు పనుల్లో రాజకీయ జోక్యం.
- పదేళ్లు టిఆర్ఎస్ పాలన
- ప్రస్తుత కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కూడా వెనకంజే
- ఎవరి లబ్ధి కోసం రోడ్డు వెడల్పు కుదింపు?
- వందలాది వ్యాపారాలు, వేలాది మంది ప్రజల భవిష్యత్తుతో చెలగాటం!
- ఎవరి స్వార్థం కోసం పట్టణ ప్రగతికి బ్రేకులు?
- ఎమ్మెల్యే స్పందించాలని రామాయంపేట జనం డిమాండ్

**రామాయంపేట, మార్చి 17(సిరి న్యూస్)** ఎన్నాళ్లు అభివృద్ధి కోసం ఎదురుచూపులు.... ప్రభుత్వాలు మారుతున్నాయి... ప్రజా ప్రతినిధులు మారుతున్నారు... అధికారులు మారుతున్నారు... ఎందరు మారుతున్న... రామాయంపేట తలరాత మాత్రం మారడం లేదు... ఈ మాటలు ఎవరో అంటున్నది కాదు.... సాక్షాత్తు రామాయంపేట పట్టణ ప్రజానికంలో ఉన్న మనసులోని మాటలు... రామాయంపేట పట్టణ అభివృద్ధి ఎందుకు జరగడం లేదు? అభివృద్ధిని అడ్డుకుంటున్నది ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానాలు దొరకాలంటే ఇకనైనా రామాయంపేట పట్టణం చక చక అభివృద్ధి జరగాల్సిందే... లేకపోతే అవే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.

## వివరాల్లోకి వెళ్దాం...

రామాయంపేట పట్టణ అభివృద్ధిలో కీలకమైన గాంధీ రోడ్డు వెడల్పు అంశం ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. గతంలో టిఆర్ఎస్ పదేళ్ల పాలనలోను, ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ రెండున్నర సంవత్సరాల పాలనలో పట్టణ రోడ్డు వెడల్పు పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యాయి.. 40 ఫీట్ల రోడ్డు విస్తరణ జరిగితే వ్యాపారాలు పుంజుకుంటాయని, పట్టణ రూపురేఖలు మారుతాయని సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు ఆశగా ఎదురుచూస్తుంటే.. కొందరు బడా వ్యాపారుల స్వార్థం ఆ కలలపై నీళ్లు చల్లుతోంది. వందలాది మంది జీవన ప్రమాణాలు మెరుగుపడే అవకాశం ఉన్నా, కేవలం ఒకరిద్దరి లాభం కోసం రోడ్డు వెడల్పును తగ్గించే కుట్రలు జరుగుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

## కొందరి కోసం.. ఊరంతా నష్టపోవాలా?

గాంధీ రోడ్డులో ప్రస్తుతం వ్యాపారాలు లేక, కస్టమర్లు రాక ఎంతోమంది దుకాణదారులు ఏళ్ల తరబడి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క బుధవారం సంత (అంగడి)రోజు మినహాయించి వట్టి రోజుల్లో ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా తయారవుతుంది.. ఈ అంగడి ని కూడా వేరే ప్రాంతానికి తరలించడానికి గతంలో కొంతమంది నాయకులు ప్రయత్నించారు కూడా.. అంగడి కూడా లేకపోతే ఈ రహదారి మొత్తం నిర్మానుష్యంగా తయారై వ్యాపారం కనుమరుగ అయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. రోడ్డు వెడల్పు అయితేనే తమ బతుకులు మారుతాయని మెజారిటీ వ్యాపారులు అనుకూలంగా ఉన్నారు. అయితే కొంతమంది మాత్రం ఈ విస్తరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. వారు కూడా తమకు నష్టం లేకుండా రహదారి పనులు విస్తరించాలని కోరుతున్నారు. కొంతమంది వ్యక్తుల వ్యాపారాలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో, రాజకీయ పలుకుబడిని ఉపయోగించి రోడ్డు వెడల్పును అడ్డుకుంటున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. కేవలం కొంతమంది వ్యక్తులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం చక్రం తిప్పుతూ, వేలాది మంది ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని పట్టణవాసులు మండి పడుతున్నారు.









## సిద్దిపేట రోడు అనుభవాలే సాక్ష్యం..

గతంలో సిద్దిపేట రోడ్డు విస్తరణ సమయంలోనూ కొందరు ఇలాగే అడ్డుతగలడం వల్ల నేడు ఆ రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. ముఖ్యంగా ఎస్సీ కాలనీ వద్ద ఒక బస్సు రోడ్డుపైకి వస్తే, వివేకానంద విగ్రహం వరకు ఓవర్‌టేక్ చేసే పరిస్థితి లేదు. కనీసం అంబులెన్స్‌కు కూడా దారి దొరకని దుస్థితి నెలకొంది. ఇప్పుడు రామాయంపేట మెయిన్ రోడ్డు విషయంలోనూ అదే తప్పు పునరావృతమైతే, భవిష్యత్తులో పట్టణం ట్రాఫిక్ కోరల్లో చిక్కుకోవడం ఖాయమని మేధావులు హెచ్చరిస్తున్నారు.

## ఎమ్మెల్యే గారు.. చొరవ చూపండి!

కొంతమంది వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల కంటే పట్టణ ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లు తక్షణమే జోక్యం చేసుకోవాలని, ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా 40 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు సజావుగా సాగేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. రామాయంపేట భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకునే నిర్ణయమే రేపటి తరం ప్రగతికి బాటలు వేస్తుందని జనం ఆశిస్తున్నారు.




# జనగణన

- జిల్లాలో సమగ్ర జనాభా లెక్కల సేకరణ
- రెండు విడతల్లో వివరాల సేకరణ
- వచ్చే మేలో ఇంటింటికీ ఎన్యూమరేటర్లు
- మే 11 నుంచి జూన్ 9 వరకు వివరాలు సేకరణ
- అంతా డిజిటలైజేషన్ పద్ధతిలో మొబైల్ యాప్ ద్వారా నమోదు
- మొదలైన జిల్లా, డివిజన్ ఆఫీసర్లు కమిషనర్లు, తహసీల్దార్లు, డిటిలకు శిక్షణా తరగతులు
- 2026 వరకు భారీగా జనాభా పెరిగే అవ కాశం
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటిసారి వివరాల సేకరణ



**మెదక్ ప్రతినిధి,మార్చి17 (సిరి న్యూస్)** జనగణనకు అంతా సిద్ధమవుతోంది. గత కొన్నేళ్లుగా వాయిదా పడుతున్న జనాభా లెక్కల సేకరణ వచ్చే మేలో మొదలుకానుంది. ఉమ్మడి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం 2011లో చేపట్టిన జనాభా లెక్కలే ఇప్పటికీ జిల్లా జనాభాకు ప్రామాణికంగా ఉన్నాయి. తెలంగాణ ఏర్పాటు తర్వాత సమగ్ర కుటుంబ సర్వే చేపట్టారు. తర్వా త కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా పాలన పేరుతో సామాజిక, ఆర్థిక కుల, గణన చేపట్టింది. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, దేశ అభివృద్ధి, లోటుపాట్లపై ప్రణాళికలు రూపొందిం చాలంటే జనాభాపై స్పష్టత ఉండాలి. అలాగే ఆయా వర్గాల్లో అర్హులకు ప్రయోజనాలు దక్కాలన్నా ఈ జనాభా వివరాలు కీలకం దీంతో జనగణనకు కేంద్ర హోంశాఖ ఇప్పటికే అంతా సిద్ధం చేసింది. జిల్లాలోనూ ఈ మేరకు మూడు రోజులపాటు శిక్షణ తరగతులను నిర్వ హించనున్నారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో శిక్షణ తరగతులు మొదలయ్యాయి. మండల పరిధిలో తహసీల్దార్లు, మునిసిపాలిటీ కమిషనర్లకు శిక్షణ ఇస్తున్నారు.




## డిజిటల్ విధానంలో మొబైల్ యాప్ ద్వారా నమోదు

ఈసారి జనగణనలో పూర్తిగా పేపర్ లేస్ ప్రత్యేక పోర్టల్ లో మొబైల్ యాప్ ద్వారా ఎన్యూమరేటర్లు ట్యాబ్లతో నమోదుచేయనున్నారు.మొదటి దశలో ఇండ్లను గణన చేయనున్నారు.పూర్తిగా డిజిటల్ పద్ధతిలో వివరాలను సేకరిస్తారు. ఇక పౌరులు సైతం సొంతగా తమ వివరా లను నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. సెన్సెస్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ లోకి వెళ్లి నేరుగా వివరాలను పొందుపరచవచ్చు. మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి పూర్తి వివరాలను ఆన్ లైన్ నమోదు చేయవచ్చు. లేక పోతే ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు పూర్తిగా వివరాలైన వెల్లడించాలి.

## రెండు విడుతల్లో వివరాల సేకరణ

రెండు దశల్లో జరగనున్న ఈ జనగణనలో ఎన్యూమరేటర్లు మొదటి ప్రతీ కుటుంబాలను లెక్కిస్తారు. గరిష్టంగా 300 ఇండ్లకు,లేదా సుమారు 800 జనాబా కలిగిన భాగాన్ని ఒక "హౌస్ లిస్టింగ్ బ్లాక్" గా పరిగణించి ఒక ఎన్యుమరేటర్ ను నియమిస్తారు.ఆరుగురు ఎనిమిరేటర్ల కలిపి ఒక సూపర్వైజర్ ను నియమిస్తారు.మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ మండల స్థాయిలో తాసిల్దార్ చార్జ్అధికారులుగా వ్యవహరిస్తారుప్రతీ వంద కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ చొప్పున నియమించనున్నారు. వేసవి సెలవులు పూర్తయితే ప్రభుత్వ స్కూల్ టీచర్లు ఎన్యూమరేటర్లుగా వివరాలు సేకరించనున్నారు. రాష్ట్రంలో మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్లు, కుటుంబాల వివరాలు సేకరించనున్నారు. ఇక రెండో దశలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చేపట్టనున్నారు. జననాలను మార్చి ఒకటి నుంచి కటాఫ్గా తీసుకొని నమోదు చేయనున్నారు. 33 అంశాలతో కూడిన ప్రశ్నావళిని ఎన్యూమరేటర్లు జిల్లాలో ప్రతీ ఇంటి నుంచి వివరాలు తీసుకోనున్నారు. ఇంటి రకం నుంచి మొదలు సౌకర్యాలు, సామాజిక స్థితిని ప్రతిబింబించే పలు ప్రశ్నలతో కూడిన అంశాలను అడిగి నమోదు చేస్తారు.

## కోవిడ్ కారణంగా వాయిదా

కేంద్ర ప్రభుత్వం ప్రతీ పదేళ్లకు ఒకసారి నిర్వహిస్తున్న జనాభా లెక్కలే అత్యంత ప్రామాణికం. ఈ జనాభా లెక్కింపులో స్త్రీ, పురుష, లింగ నిష్పత్తి, బాల, బాలికలు, అక్షరాస్యత, ఆర్థిక స్థితి, సామాజిక స్థితిగతులను సైతం తెలుస్తాయి. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓబీసీ, ఈబీసీ, మహిళలకు అవకాశాల కోసం రిజర్వేషన్లు పథకాల అమలు కోసం జనాభా లెక్క ఆధారంగా ఉంటుంది. 2021 లోనే జనాభా లెక్కల జనగణన చేయాల్సి ఉండగా కోవిడ్ కారణంగా వాయిదా పడాల్సి వచ్చింది. తర్వాత లోక్సభ ఎన్నికలు తదితర కారణాలతో వాయిదా పడుతూ చివరకు ఈ ఏడాదిలో గణనకు కసరత్తు పూర్తయింది. తమ పూర్తి వివరాలు తెలియజేస్తే దేశ పురోగతికి తోడ్పడుతుందని, అందరూ నిజాలే చెప్పాలని అధికారులు కోరుతున్నారు.



## జనాభా భారీగా పెరిగే అవకాశం

2011లో చివరగా జనాభా లెక్కలు జరగగా మళ్లీ 15 ఏళ్ల తర్వాత జరుగు తున్నాయి. ఈ క్రమంలో పట్టణాలు గ్రామాల్లో జనాభా పెరగనుంది. జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోనే లక్షకు పైగా జనాభా ఉండగా మిగతా పట్టణాల్లో 50వేల నుంచి లక్ష వరకు జనాభా ఉండనుంది. ఇక మేజర్ గ్రామపంచాయతీలో చిన్న గ్రామపంచాయతీలో గడిచిన 15 సంవత్సరాలలో జనన, మరణాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో జిల్లాల్లో జనాభా మరింత పెరిగే అవకాశం ఉంది.

## తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారి జనగణనచేస్తున్నారు.పరిపాలన సౌలభ్యం కోసం ఉమ్మడి మెదక్ జిల్లాను మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట మూడు జిల్లాలుగా విభజించారు. ఇది కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత మొదటి పూర్తిస్థాయి జనగ ణన కావడం విశేషం. కాగా కొత్త జిల్లాల వారీగా మొదటి పూర్తి సమాచారం జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత మొదటిసారిగా జరగనున్న ఈ జనగణన లో ప్రతీజిల్లాకు విడిగా పూర్తి గణాంకాలు వెలువడనున్నాయి. అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు ప్రభుత్వాలకు స్పష్టమైన సమాచారం అందనుంది.







# శ్రీరామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి శ్రీకారం

- దాతల సహకారంతో అభివృద్ధి పనులు ముమ్మరం

**టేక్మాల్ మార్చ్ 17: సిరి న్యూస్ :** శ్రీ రామలింగేశ్వర స్వామి చరిత్ర రామాయణ కాలంతో ముడిపడి ఉంది, రావణ వధ తర్వాత రాముడు బ్రహ్మహత్యా పాతకం నుండి విముక్తి పొందడానికి శివుడిని పూజించిన క్షేత్రాలుగా ప్రసిద్ధి పొందాయి. అ నేపథ్యంలోనే మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో శ్రీరామలింగేశ్వర ఆలయం వెలిసిందని పురాణాలు చెబుతున్నాయి. అందులో ప్రతిష్టించిన విగ్రహాలను కొందరు దుండగులు భిన్నం చేయగా తిరిగి శ్రీ మదానంద స్వామి కాశి పుణ్యక్షేత్రం నుండి శివ లింగం విగ్రహాన్ని తెప్పించి ప్రతిష్టించారు. ఆలయాన్ని ఎవరు పట్టించుకోక పోవడంతో ఆదరణకు నోచుకోలేదు. టేక్మాల్ గ్రామ శివారులో ఉన్న గుట్టపై ఆహ్లాద పచ్చని వాతావరణం మధ్య పక్షుల కిలకిల రావాల మధ్య ఉండే ప్రశాంతత వాతావరణంలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం నెలకొంది. ఆలయాన్ని అభివృద్ధి పరచాలన్న సంకల్పంతో దాతలు ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. శివాలయంలో నిత్యం ధూప ధూప నైవేద్యాలు అందించాలన్న సదుద్దేశంతో ముందుకు రావడం ఆనందదాయకం అంటూ భక్తులు వారి అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. ఇక్కడ శివుడు రామలింగేశ్వరుడిగా కొలువై భక్తుల కోర్కెలు తీరుస్తున్నాడు. రామాయణ నేపథ్యం లో లంకా దహనం తర్వాత రావణ బ్రహ్మను చంపిన పాపం పోగొట్టుకోవడానికి, రాముడు శివలింగాన్ని ప్రతిష్టించి, పూజించాడని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాలు శివభక్తికి, పాప విముక్తికి ప్రతీకలు. రాముడు ప్రతిష్టించిన శివలింగానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఉగాది పండగ రోజు టేక్మాల్ శివారులోని శ్రీరామలింగేశ్వర గుట్టపై ఈ ఆలయంలో రామలింగేశ్వర స్వామిగా శివుడు, పార్వతీ దేవి కొలువై ఉన్నారు. ప్రతి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆయన గ్రామాల నుంచి పురవీధుల గుండా జాతర బండ్లను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా డప్పు చప్పులతో ఆటపాటలతో ఆలయం ముందున్న మర్రి చెట్టు వరకు వచ్చి చుట్టూ ప్రదర్శనలు చేస్తారు. భక్తుల కోరిన కోరికలు నెరవేర్చు స్వామి అంటూ వేడుకుంటారు. చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు భక్తులు ప్రజా ప్రతినిధులు దాతలు ఆయా గ్రామాల ప్రజలు ఆలయ అభివృద్ధికి సహకరించి శ్రీరామలింగేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని అభివృద్ధి కమిటీ పిలుపునిస్తోంది. జీవనయానంలో మానసిక ప్రశాంతత కోల్పోయిన వారు, వ్యసనాలతో బాధపడేవారు , అనారోగ్య సమస్యలతో సుతమతమవుతున్న వారు సైతం స్వచ్ఛమైన గాలి దొరికె ఆధ్యాత్మిక క్షేత్రం లోని సేవకు పాత్రులు కావాలన్నారు. ఎక్కడ దొరకని ప్రశాంతత ఆధ్యాత్మిక రామలింగేశ్వర ఆలయాల్లో లభిస్తుందని వేద పండితులు చెబుతున్నారు. మానసిక ప్రశాంతత ఆలయాలుగా అభివృద్ధి చెందితే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తమ తమ సమయాన్ని కేటాయించి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# రామాయంపేటలో ఘనంగా ఇఫ్తార్ విందు

- నిరుపేద ముస్లిం మహిళలకు తోఫా పంపిణీ
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కు ఘనంగా సన్మానం



**రామాయంపేట, మార్చి 17 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద మసీద్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, తహశీల్దార్ రజనీకుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మస్జిద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లిం మైనార్టీలతో కలిసి ఉపవాస దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముస్లిం మైనార్టీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమ్మడి మండలానికి సంబంధించిన నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. నిరుపేద ముస్లింలు పండగ సంతోషంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం తొఫా పంపిణీ చేపట్టినట్టు మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, పుట్టి సందీప్, రావి పల్లి అమరసేనారెడ్డి, ఎనిశెట్టి అశోక్ గుప్తా, చింతల స్వామి, చింతల యాదగిరి, రమేష్ రెడ్డి, సుంకోజు దామోదర్ రావు, కంభంపాటి విప్లవ కుమార్, శ్రీశైలం తో పాటు పార్టీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘనంగా సన్మానం చేశారు.





# వెంచర్ కి మట్టి తరలింపు

- ప్రభుత్వ ఖజానాకు గండి



**నర్సాపూర్ మార్చి 17 (సిరి న్యూస్)** తుల్జారంపేట్ గ్రామంలో పరిధిలో మంగళవారం అక్రమంగా మట్టి ఒక ప్రైవేట్ వెంచర్ కి మట్టిని తరలిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తుంది ఒక రైతు పొలంలో నుండి మట్టిని ఒక వెంచర్ కి మట్టిని తరలిస్తున్నారు రైతుకు ఎంతో కొంత ముట్టజెప్పి మట్టిని విపరీతంగా వెంచర్లకు తరలిస్తున్న అధికారులు చూసిచూడనట్టుగా వ్యవరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇసుక మట్టిని అక్రమంగా తరలించిన ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం చెబుతున్న అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు అనే వాదన వినిపిస్తుంది గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే వారికి మట్టి అవసరం ఉంటే ఎన్నో షరతులు చట్టాలు అధికారులకు గుర్తుకు వస్తాయి కానీ ఒక వెంచర్ యజమాని పట్టపగలు ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తరలిస్తే ఎవ్వరు పట్టించుకోవడంలేదని ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని ఇసుక మట్టి దందను ఆపాలని గ్రామస్తులు కోరుచున్నారు..



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# ఆయిల్ పామ్ పంటతో అధిక లాభాలు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**పాపన్నపేట మార్చి 17 (సిరి న్యూస్):** ఆయిల్ పామ్ పంటల సాగు పరిశీలన కోసం 70 బస్సుల్లో రైతులను సిద్దిపేట జిల్లాకు పంపుతాం, సాంప్రదాయ పంటల కంటే ఆయిల్ ఫామ్ పంటతో నే రైతులకు అధిక లాభాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం పాపన్నపేట మండలంలోని గాంధారి పల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారులతో పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు, వాణిజ్య పంటలపై రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఆయిల్ పామ్ పంట సాగు విధానం, దిగుబడి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట పెరుగుదలను పరిశీలించిన కలెక్టర్ రైతులు ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ ఆయిల్ పామ్ పంటను సమర్థవంతంగా సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు కోసం 2,500 ఎకరాలు లక్ష్యం గా పెట్టుకున్నారని, ఇప్పటికే 2000 ఎకరాలు సాగు అయిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటల సాగు పరిశీలన కోసం ఈనెల 20,21,22 తేదీలలో సిద్దిపేట జిల్లాలోని ఆయిల్ ఫామ్ పంటల సాగు పరిశీలంకోసం 70 బస్సులు ఏర్పాటు చేసి మెదక్ జిల్లా రైతులను పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, ఉద్యానవన వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు



31 లోపు లైసెన్స్ ఫీజులు చెల్లించి

## నూతన వ్యాపార లైసెన్సులు పొందాలి




**నార్సింగి, మార్చి 17 (సిరి న్యూస్)** : నార్సింగి గ్రామ పంచాయతీ పరిధిలోని కిరాణా, మెడికల్, హోటల్, హార్డ్వేర్, మొబైల్, చికెన్ సెంటర్లు, చెప్పుల దుకాణాలు సహా అన్ని వ్యాపార సంస్థల యజమానులకు గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి నాగభూషణం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో పేర్కొన్న వివరాల ప్రకారం ప్రస్తుత వృత్తి, వ్యాపార లైసెన్సులు ఈ నెల 31-03-2026 తో ముగుస్తాయని, 01-04-2026 నుండి 31-03-2027 ఆర్థిక సంవత్సరానికి గాను లైసెన్స్ కోసం ఫీజులు ఈ నెల 31 లోపు గ్రామపంచాయతీ కార్యాలయం లో చెల్లించి రసీదు, వ్యాపార నూతన లైసెన్సులను పొందాలని సూచించారు. లైసెన్స్ పునరుద్ధరణ లో నిర్లక్ష్యం చేయకుండా యజమానులు సహకరించాలని గ్రామ పంచాయతీ కార్యనిర్వాహణ అధికారి నాగభూషణం, బిల్ కలెక్టర్ రాధా కృష్ణ విజ్ఞప్తి చేశారు.


## ఉగాది వేడుకలు 19 ననే...

- వదంతులు నమ్మొద్దు
- సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూల్యాకుల శర్మ



**నార్సింగి, మార్చి 17 (సిరి న్యూస్):** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను ఈ నెల 19 న గురువారం జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమాఖ్య విద్వత్ సభ స్పష్టం చేసింది. ఈ మేరకు సమాఖ్య సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుల్యాకుల శ్రీనివాస్ శర్మ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. వేద పండితుల నిర్ణయం ప్రకారం గురువారమే ఉగాది పండుగ నిర్వహించుకోవాలని, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు సమాచారం, వదంతులను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఎటువంటి సందేహాలకు తావులేదని తెలిపారు. భక్తులందరూ శాస్త్రోక్తంగా పండుగ జరుపుకోవాలని కోరుతూ, నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీ ప్రభావ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్లమ్మ కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



**గుమ్మడిదల, మార్చి 17 (సిరి న్యూస్):** ఎల్లమ్మ కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి గ్రామ దేవతగా ప్రజలను కాపాడుతూ ఎల్లప్పుడూ ఆశీస్సులు కురిపిస్తుందని తెలిపారు. భక్తి, విశ్వాసాలతో అమ్మవారిని ప్రార్థిస్తే అన్ని కష్టాలు తొలగి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం లభిస్తాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జరిగే ఎల్లమ్మ జాతర ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, గ్రామీణ సంప్రదాయాలను కాపాడే గొప్ప ఉత్సవమని చెప్పారు. అమ్మవారి దయతో రైతులు పంటలు బాగా పండాలని, యువతకు మంచి భవిష్యత్తు కలగాలని, ప్రతి ఇంటా ఆనందం నిండాలని కోరుకున్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో సమాజంలో శాంతి, ఐక్యత పెరిగి, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని వారు అన్నారు. ప్రజలు ధర్మం, న్యాయం పాటిస్తూ జీవిస్తే అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ ఉంటుందని, గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గద్దె నరసింహ, నవీన్, సురేష్, కుమార్ యాదవ్, హుస్సేన్, తుపాకుల రాజు, ఆకుల సత్యనారాయణ, సదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా లబ్ధికి అవకాశం

- దరఖాస్తులకు ఆహ్వానం



**నార్సింగి, మార్చి 17 (సిరి న్యూస్) :** మండలం లోని రైతులు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద అందిస్తున్న రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ సూచించారు. ఫిబ్రవరి 28, 2026 వరకు కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులతో పాటు ఇప్పటివరకు రైతు బంధు, రైతు భరోసా పొందని అర్హులైన రైతులు, వివరాలు నమోదు చేయని వారు వెంటనే నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతులు మండలం లోని రైతు వేదిక లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఈ నెల 28 లోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు తో పాటు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ తదితర సంబంధిత పత్రాలు తీసుకురావాలని తెలిపారు.




**పటాన్ చెరు, మార్చి, 17, (సిరి న్యూస్)** మండల పరిధి లోని స్థానిక ఇస్నాపూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళ వారం నాడు స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల బాధ్యతలను నిర్వహించారు. ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన విద్యార్థులు పాఠశాల పాలనా యంత్రాంగంలో భాగంగా విద్యార్థులు వివిధ హోదాల్లో బాధ్యతలు స్వీకరించారు. డీ ఈ ఓ గా బి మహేష్, ఎం ఈ ఓ గా ప్రేమ్ స్వరూప్, హెడ్ మాస్టర్ గా సౌమ్య లు వ్యవహరించారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ మాస్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ క్రమశిక్షణే విజయానికి మార్గం అని అన్నారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పెద్దలను, గురువులను గౌరవించే సంస్కారాన్ని అలవర్చు కోవాలన్నారు. క్రమ శిక్షణతో కూడిన జీవనం గడుపుతూ, స్పష్టమైన లక్ష్యం వైపు పయనిస్తేనే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సాధ్యమవుతుందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుగుణ, శుభర త్నం. శాంత. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం




**వెల్దుర్తి,మార్చ్ 17,(సిరి న్యూస్) :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని బస్వాపూర్ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం 49 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామివారికి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించారు. అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో

- **పూజలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు అంజనేయులు గౌడ్**

పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ పాల్గొన్నారు. స్వామివారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు బాగా పండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావంతో ముందుకు సాగాలని భగవత్ నామస్మరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ముక్తాబాయ్, గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలకు మొబైల్ హెల్త్ క్యాంప్




**హత్నూర, మార్చి 17,(సిరి న్యూస్)** యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ , మెడ్వాన్ ఆధ్వర్యంలో హత్నూర మండలం సిరిపుర గ్రామంలో మహిళలకు మంగళవారం మొబైల్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. మహిళలకి రొమ్ము క్యాన్సర్ పైన అవగాహన కల్పిస్తూ వైద్య పరీక్షలు మామోగ్రఫీ అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయడం జరిగింది. రొమ్ము క్యాన్సర్ సూచనలు కనిపించిన వారికి సలహాలు సూచనలు ఇవ్వడం, భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ సమస్య ఎక్కువగా ఉండి తక్కువ అవగాహనతో ఆలస్యంగా గుర్తించి రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారనీ ఈ క్యాన్సర్ రావడానికి మహిళలు మాత్రమే క్యాన్సర్ నిరోధక రొమ్ము క్యాన్సర్ అంటే రొమ్ము కణాల్లో నియంత్రణ లేని పెరుగుదల ముందుగా గుర్తించకపోతే క్యాన్సర్ వ్యాప్తి చెందుతుందనీ మహిళలు ఎక్కువ ప్రమాదంలో ఎప్పుడూ ఉంటారనీ .వైరస్ దశలవారీగా ప్రమాద కారణాలు చిన్న వయసు కుటుంబంలో ఎవరికైనా ఉంటే ప్రసవ అనంతరం ఆరు ముండ్ల మార్పు అతిక ప్రమాదకాలం 30 ఏళ్లు పైబడి 50 సంవత్సరాల తర్వాత వయసు పెరుగుతున్న కొద్దీ ప్రమాదం పెరుగుతుంది .జీవనశైలి అధిక బరువు పొగ తాగడం తక్కువ శారీరక చలనం పై కారణాలవల్ల రొమ్ము క్యాన్సర్ వ్యాప్తి చెందుతుంది రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ అవసరమైన వారికి స్కానింగ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని వైద్యులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్, మొబైల్ హెల్త్ క్యాంపు వైద్యులు, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొనడం జరిగింది.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించిన

# తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి



**రామాయంపేట, మార్చి 17 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలోని చెన్నె కుంట సమీపంలో బాలసముద్రం ఒడ్డున వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని మంగళవారం ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు, తొగుట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి

- **భక్తులకు కొద్దిసేపు ప్రవచనాలు**

స్వామి సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో స్వామి వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న మాధవానంద స్వామి లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి హస్తాల మీదుగా తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత, కౌన్సిలర్లు దేవుని రంజిత్, జంగంపల్లి



శంకర్ గౌడ్, మద్దెల మాధవి, బైరం స్వప్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనిశెట్టి అశోక్ గుప్తా, చింతల స్వామి, చింతల యాదగిరి, రమేష్ రెడ్డి, సుంకోజు దామోదర్, కంభంపాటి విప్లవ కుమార్ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు కిసాన్ మేలాలో పాల్గొనాలి

- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ మార్చి,17(సిరిన్యూస్)** ఈ నెల 18న జరిగే కిసాన్ మేళా ను జిల్లా రైతులందరు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లా వ్యవసాయ శాఖా ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగకరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు "కిసాన్ మేళా" కార్యక్రమం కృషి విజ్ఞాన కేంద్రం తునికి లో నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు పాల్గొని పంటల దిగుబడి పెంపు, నేల ఆరోగ్యం పరిరక్షణ, సమగ్ర కీటక నియంత్రణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు విధానాలపై రైతులకు మార్గదర్శనం అందించనున్నారు. అదనంగా, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పి ఓ ఎస్ ), రైతు ఆసక్తి గుంపులు (ఎఫ్ ఐ జి ఎస్ )కు సంబంధించిన శిక్షణలు మరియు సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు కూడా నిర్వహించబడతయన్నారు. కార్యక్రమంలో వివిధ వ్యవసాయ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మరియు సంబంధిత సాంకేతిక పరిజ్ఞానంపై ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.రైతులు తమ సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలతో చర్చించి పరిష్కారాలు పొందుటకు అవకాశం కల్పించబడును. అందువలన, పరిసర ప్రాంతాల రైతులు అధిక సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవలసిందిగా కోరారు.

## రామచంద్రపురంలో గ్రూప్-1

# అధికారుల ట్రైనింగ్ ప్రోగ్రాం



**రామచంద్రాపురం, మార్చి 17 (సిరి న్యూస్) :** గ్రూప్-1 అధికారుల ట్రైనింగ్ ప్రోగ్రాం సందర్భంగా మంగళవారం రామచంద్రపురం తహసీల్దార్ కార్యాలయం పరిధిలో సర్వే ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శిక్షణలో భాగంగా గ్రూప్-1 అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వేయర్ రాంబాద్రా, ఆర్ఐ శ్రీకాంత్‌లు భూ సర్వే విధానాలు, కొలతల పద్ధతులు, ఫీల్డ్‌లో అనుసరించాల్సిన విధానాలపై ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చారు. ప్రాక్టికల్‌గా సర్వే నిర్వహిస్తూ అధికారులకు వివరించారు. ఈ ట్రైనింగ్‌లో గ్రూప్-1 అధికారులు మద్దినేని మురళి, గంద్ర నవీన్ రెడ్డి, మిందే రవితేజ, క్రిస్టినా ఎవాంజెలీన్, తేజశ్విని పాల్గొన్నారు. ఈ ట్రైనింగ్ ద్వారా భూ సర్వే ప్రక్రియపై మెరుగైన అవగాహన కలిగిందని అధికారులు తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయం వద్ద బీజేపీ నిరసన



**హత్నూర, మార్చి 17 ( సిరి న్యూస్)** రాష్ట ప్రభుత్వం అసమర్థ పాలనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టి ఉప తహశీల్దార్ కు మెమొరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలనలో అన్ని రంగాల ప్రజలు తీవ్ర అవస్థలు చెందుతున్నారని పేర్కొన్నాడు.నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అని మోసం చేశారనీ,రైతులకు రైతు భరోసా వేయకుండా మభ్యపెట్టడం,వితంతులకు, దివ్యాంగులకు 2 ఏళ్లు కావోస్తున్న ఒక్క కొత్త పెన్షన్ మంజూరు చేయలేదు,భూ భారతి పథకం పేరుతో భూ సమస్యలు పరిష్కారం చేస్తామని దరఖాస్తులకు పరిష్కారం లేదు అని వివిధ అంశాలతో మెమోరెండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిట్ల మహేష్ ,అసెంబ్లీ కో కన్వీనర్ ఎర్ర సతీష్ రెడ్డిఖానాపూర్ సర్పంచ్ జైపాల్, ఉప సర్పంచ్ మహేష్ ,బీజేపీ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, పోచగౌడ్, రాజేష్ ,మల్లేష్ శ్రీశైలం శేఖర్ పాండు మల్లేష్ జనార్దన్ సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్ ,శ్రీనివాస్ గౌడ్, కృష్ణ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జీజీహెచ్ వరకు పూర్తి ఏర్పాట్లు

# జిల్లాలో డిజిటల్ హెల్త్ కార్డుల అమలుకు యాక్షన్ ప్లాన్

**సంగారెడ్డి, మార్చి 17 (సిరిన్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న డిజిటల్ హెల్త్ కార్డుల నమోదు కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడానికి డిజిటల్ హెల్త్ కార్డుల నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు,జిల్లా వైద్య అధికారులతో డిజిటల్ హెల్త్ కార్డు ప్రక్రియ సమర్థవంతంగా ఎలా అమలు చేయాలనే అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ.... ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన ఆరోగ్య సేవలు అందించడంలో డిజిటల్ హెల్త్ కార్డులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి హెల్త్ ఐడి నమోదు జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. డిజిటల్ హెల్త్ ప్రాజెక్ట్ అమలు పై అవగాహన, అవసరమైన సిబ్బంది ,పరికరాలు, ప్రాథమిక నివేదిక ను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని వైద్యాధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. నమోదు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగేందుకు తగిన సిబ్బంది నియామకం, సాంకేతిక లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, ఓపీ కేంద్రాలను సిద్ధం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం వసంతరావు , వైద్యాధికారులు డాక్టర్ శశాంక్, డాక్టర్ నాగ నిర్మల ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి సమగ్ర భూ రీసర్వే



**సంగారెడ్డి, మార్చి 17 (సిరిన్యూస్):** భూములకు సంబంధించిన వివాదాలు తగ్గించి రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా పాల్గొని తమ భూములను రీ సర్వే చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. భూములకు సంబంధించిన సమస్యలు, సరిహద్దు వివాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. మంగళవారం నాగలిగిద్ద మండలంలోని వల్లూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని భూముల రీ-సర్వేపై గ్రామ ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఎంపిక చేసిన 17 గ్రామాల్లో సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ మరియు అటవీశాఖ అధికారుల సమన్వయంతో ఆధునిక రోవర్ సాంకేతికతను వినియోగించి వ్యవసాయ భూముల రీ-సర్వే నిర్వహించి, భూముల ఖచ్చితమైన హద్దులను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత భూములపై ఉన్న అనేక వివాదాలు తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. భూముల కొలతలు సరిగ్గా నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను రీ-సర్వే చేయించుకుంటే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# భారతినగర్ డివిజన్ అభివృద్ధి పనుల వేగవంతంపై దృష్టి



**రామచంద్రాపురం, మార్చి 17 (సిరి న్యూస్) :** భారతినగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మంగళవారం జోనల్ కమిషనర్ హేమంత్‌ను కలిసి డివిజన్‌లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తన కార్పొరేటర్ పదవీకాలంలో ప్రారంభమైన అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే భారతినగర్ డివిజన్ పరిధిలోని బాంబే కాలనీ రైతు బజార్‌లో దుకాణాల కేటాయింపు అంశాన్ని కూడా ప్రస్తావించారు. రైతు బజార్‌లోని 22 దుకాణాలను స్వయం సహాయక సంఘాల (SHG) మహిళలకు కేటాయించాలని కోరిన ఆమె, ఇప్పటికే ఆలస్యమైన మిగిలిన 33 దుకాణాల కేటాయింపును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, సింగిల్ బిడ్ వచ్చిన దుకాణాలను ప్రస్తుతం ఉన్న కేటాయింపుదారులకే కేటాయించాలని, వారిలో ఎక్కువ మంది మహిళలు ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ హేమంత్ హామీ ఇచ్చినట్లు సింధు తెలిపారు.

# నక్ష బాటలో అక్రమ ఇల్లు నిర్మాణం

- అధికారులకు లిఖితపూర్వక గ్రామస్తులు ఫిర్యాదు
- చర్యల కోసం విజ్ఞప్తి



**జిన్నారం, మార్చి 17 (సిరి న్యూస్ )** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని మంగంపేట గ్రామంలో నక్ష బాటలో ఇల్లు నిర్మాణ పనులు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ కి లిఖితపూర్వకంగా తెలియజేస్తూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇదే నక్ష బాటలో గతంలో ఉపాధి హామీ పథకం కింద రహదారి నిర్మాణ పనులు నిర్వహించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన రహదారిపై వ్యక్తిగత గృహ నిర్మాణం చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కృషి చేయాలి !

- ఆరోగ్య బీమా పథకాలను విస్తరించాలి
- వృత్తి భద్రతకు చర్యలు తీసుకోవాలి
- టీయూడబ్ల్యూజే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

**సంగారెడ్డి, మార్చి 17 (సిరి న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కృషి చేయాలని, దీనికి సంబంధించిన పథకాలను మరిన్ని అమలు చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టియు డబ్ల్యూజె-ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి కోరారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో మంగళవారం నాడు వార్త ల్యాప్ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాపులు జర్నలిస్టులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వృత్తికి సంబంధించిన అనేక విషయాలు నేర్చుకోవచ్చునని అన్నారు. మారుతున్న కాలానికి తగిన విధంగా సాంకేతిక నైపుణ్యాన్ని కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో జర్నలిజంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి తగిన విధంగా జర్నలిస్టులము కూడా మారుతున్నామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు వర్క్ షాపుల ద్వారా ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో వారి సంక్షేమం పట్ల కూడా ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఉద్యోగ భద్రత పై దృష్టి సారించాలని కోరారు. అంతేకాకుండా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భీమా విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వార్తలను కవర్ చేస్తున్న సందర్భంలో ప్రమాదాలను లెక్కచేయకుండా జర్నలిస్టులు పరుగెడుతున్నారని చెప్పారు. చివరకు తమ కుటుంబాన్ని, ఎంతో విలువైన జీవితాన్ని కూడా లెక్కచేయకుండా వృత్తినిబద్ధతకు కట్టుబడి ఉంటున్నారని అన్నారు. ఈ క్రమంలోనే అనేకమంది తీవ్ర గాయాల పాలవుతున్నారని, దుర్మరణం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా సందర్భాలలో జర్నలిస్టుల కుటుంబాలకు తీరని నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. అందువల్ల ప్రమాద బీమా ఉన్నట్లయితే ఆయా కుటుంబాలకు ఎంతో కొంత ఆసరా కలుగుతుందని చెప్పారు. ఈ విషయంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో తగిన విధంగా స్పందించాలని కోరారు. జర్నలిస్టుల భద్రతకు సంబంధించిన చర్యలను తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కేంద్ర అధికారులకు రాష్ట్ర అధికారులు నివేదించాల్సిందిగా యాదగిరి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మరిన్ని వర్క్ షాప్ లను ఏర్పాటు చేసి వృత్తి నైపుణ్యాన్ని గ్రామీణ స్థాయి వరకు విస్తరించాల్సిందిగా కోరారు. దీనికి పి ఐ బి అదనపు డీజీ శృతి పాటిల్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

# ఘనంగా బేటీ జన్మోత్సవం !



**సంగారెడ్డి, మార్చి 17(సిరిన్యూస్):** సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం సహకారంతో బేటీ జన్మోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పుట్టిన ఆడ శిశువులను గౌరవిస్తూ బేటీ జన్మోత్సవ కిట్లు, ప్రశంసాపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డీడబ్ల్యూఓ, డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఆడపిల్లలు, మగపిల్లలను సమానంగా చూడాల్సిన అవసరాన్ని వివరించారు. సమాజంలో ఆడపిల్లల పట్ల గౌరవం పెంపొందించాల్సిన అవసరాన్ని, బాలికల విద్య, ఆరోగ్యం మరియు భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. అలాగే పుట్టిన శిశువులకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించి మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లి పాలనే ఇవ్వాలని అవగాహన కల్పించారు. అదనంగా అవసరమైన సందర్భాల్లో మహిళా సాధికారత కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బాలికల హక్కుల పరిరక్షణ, పోషణ, విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ , డాక్టర్ నాగనిర్మల, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, ఆసుపత్రి సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా పటాన్చెరువ్ ఏరియా ఆస్పత్రిలో ఈ కిట్స్ అందించడం జరిగింది.

# ఖాజిపల్లి ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



**జిన్నారం మార్చ్ 17 (సిరి న్యూస్ )** గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం, జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డ పోతారం మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్దన్, అమీన్పూర్ మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగా రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నరసింహ, గ్రామ పుర ప్రముఖులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో ఘనంగా ఇఫ్తార్ విందు



**రామచంద్రాపురం, మార్చి 17 (సిరి న్యూస్):** రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఈద్గాలో మంగళవారం సాయంత్రం బిఆర్ఎస్ పటాన్చెరు ఇంచార్జి వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ విందుకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శాసన మండలి మాజీ ప్రోటెమ్ చైర్మన్ భూపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు విరమించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల మధ్య ఐక్యత పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో ముస్లింల సంక్షేమం, అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బల్ రెడ్డి, వెంకటేష్, అంజయ్య యాదవ్, పరమేష్ యాదవ్, యూనస్, తొంట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం

- రైతులలో ఆందోళన
- ఉరుములు, మెరుపులు, వడగళ్లతో భారీ వర్షం
- అకాల వర్షం రైతులకు శాపం



**ఝరాసంఘం, మార్చ్ 17{సిరి న్యూస్}** రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ఝరాసంగం మండలంలో గల కుప్పానగర్, ఝరాసంఘం, బోరేగామ, జీర్లపల్లి చీలపల్లి, మెదపల్లి పలుచోట్ల వడగండ్ల వాన కురిసింది.జోరుగా గాలి వాన కురవడంతో అక్కడక్కడ చెట్లు విరిగి, కరెంట్ తీగలు తెగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.చేతికొచ్చిన పంట నెలపాలవడంతో రైతులు తీవ్ర దుఃఖం లో మునిగిపోయారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయ్